నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం 1 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## శ్రీ వాసవి మాతకు మంత్రి అనగాని పట్టువస్త్రాలు సమర్పణ


8 లో...

# 374 మంది గిరిజనులకు భూహక్కు పట్టాలు పంపిణీ



**సీఎస్ఆర్ నిధులతో నిర్మించే ఎస్టీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన**

**మేదరమెట్లలో 40 లక్షలతో నిర్మించిన రోడ్లు ప్రారంభం**

**గుండ్లకమ్మలో ఆరు లక్షల చేపపిల్లలు వదులుతాం**

**ఏడు నెలల్లో ఎన్నో చేశాం: విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: గత 20 ఏళ్లుగా ఎటువంటి హక్కులూ లేకుండా జీవిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన 374 గిరిజన కుటుంబాలకు విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూహక్కు పట్టాలను శుక్రవారం పంపిణీ చేశారు. అదే విధంగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఈ మంత్రి ప్రారంభించారు. మరో రూ.40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సింథైడ్ ఫ్యాక్టరీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు తాగునీటి సమస్యనూ తీర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లో ఇటువంటి అభివృద్ధి ఎంతో చేశామని చెప్పిన గొట్టిపాటి... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. ఎస్టీ కాలనీలను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పిన మంత్రి మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఇప్పటికే 180 నూతన విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్టీ కాలనీలోని అన్ని కుటుంబాలకూ విద్యుత్తు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.



### గ్రామాల్లోనూ సీసీ కెమెరాల వ్యవస్థ

పట్టణాలకు పోటీగా గ్రామాలనూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని మేదరమెట్ల గ్రామంలోనూ త్వరలోనే 30 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరగొట్టిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లను బాగు చేయించి అందులో సుమారు 6 లక్షల చేప పిల్లలను

మిగతా 3లో



# పేద విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**సంక్షేమ హాస్టళ్ల రూపురేఖలు మార్చిన కూటమి ప్రభుత్వం**

**మెరుగైన విద్య, ఆరోగ్యం, నాణ్యమైన వసతులపై ప్రత్యేక దృష్టి**

**ఒంగోలులో వసతిగృహాన్ని పరిశీలించిన కలెక్టర్, మంత్రి**

**వల్లూరమ్మ గుడికి రూ. 1.50 కోట్లు మంజూరు**

**రాష్ట్ర సాంఘిక శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం ఒంగోలులో అంబేద్కర్ భవన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు (ఆనంద నిలయం)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ హాస్టల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వారు పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. అందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు ఈ ఏడాది రూ.143 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ హాస్టలులో రూ.9.30 లక్షలకుపైగా విలువైన మరమ్మతు పనులు చేస్తున్నామని, మరో 30 లక్షలతో హాస్టల్ పైన రెండు గదులను కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రత్యేక అవసరాలను మంత్రి తెలుసుకున్నారు. ఆ మేరకు కూడా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా ఇస్తామని చెప్పారు. విద్యార్థుల ఆసక్తి మేరకు మెనూలో మార్పులు చేసి,

మిగతా 3లో


5 లో...

**విజయానికి అంగవైకల్యం అడ్డుకాదు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి**


3 లో...

**బాలికల బంగారు భవితకు బాటలు వేద్దాం**

స్వచ్ఛంద సంస్థల సహకారంతో లక్ష్యానికి చేరువకావాలి

సదస్సులో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



## రెవెన్యూ ఉద్యోగులను ఇబ్బందులు పెట్టొద్దు

కూటమి అధికారంలోకి రావడానికి కష్టపడి పని చేశాం

ఉద్యోగులకు పని భారం తగ్గించి సమస్యలను పరిష్కరించాలి

ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

8 లో...


8 లో...

## కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయాలి

**విశాఖ స్టీల్ ఉక్కును పరిరక్షించాలి - పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి**

**ఒంగోలులో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ జాతాలకు ఘన స్వాగతం**

## కుష్టు వ్యాధి లక్షణాలపై విద్యార్థులకు అవగాహన అవసరం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏ.వి.వి ఉన్నత పాఠశాలలో శుక్రవారం గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ పి సందీప్ విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలు రాసే సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను తెలియజేశారు. విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి ఒత్తిడి లేకుండా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమం అనంతరం కుష్టు వ్యాధి నివారణ ఆ వ్యాధి వచ్చేముందు కనిపించే లక్షణాలు గురించి విద్యార్థులకు చెప్పి వారు అటువంటి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ లో సంప్ర దించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల సత్యవతి, స్టాఫ్ నర్స్ సంధ్య, ఆశా వర్కర్ స్వాతి, అంగన్వాడి కార్యకర్త డి కళ్యాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.వెంకటేశ్వరరావు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: పిట్టలవానిపాలెం మండలంలోని నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన డి వెంకటేశ్వరరావు కు పలువురు అధికా రులు అభినందనలు తెలియ జేశారు. గతంలో ఇక్కడ పనిచేసినటు వంటి మెహర్ కుమార్ బదిలీపై గుంటూరు జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు.

## ఎమ్మెల్సీ పోలింగ్‌కు బూత్‌ల పరిశీలన



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గుంటూరు-కృష్ణ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను శుక్రవారం తహ సిల్దారు సుశీల కార్యాలయ సిబ్బందితో కలిసి పరిశీలన చేశారు.బూత్ ల వద్ద ఏర్పాట్లను ఇతర అంశాలపై ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో చర్చి ంచారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కోడ్ అమల్లో ఉన్నందున ఆయా గ్రామాల్లో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయ డంతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పార్టీల ఫ్లెక్సీలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆమెతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ సిద్ధి గణపతిస్వామి కల్యాణ మహోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలం లోని వెల్లటూరు గ్రామలోగల శ్రీ సిద్ధి-బుద్ధి సమేత శ్రీ సిద్ధిగణపతి స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు గురువారం రాత్రి ధ్వజారోహణ తో ప్రారంభమయ్యాయ దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం స్వామివారిని పెళ్లికుమా రునిచేశారు.1వ తేదీ ఉదయం అభిషేకాలు,అన్నాభిషేకం,రాత్రికి స్వామివారి కళ్యాణం,మూషిక వాహన సేవ2 వ తేదీ ఉదయం ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన,రాత్రికి శేషవాహన సేవ3 వతేది ఉదయం గణపతి హెూమం రాత్రి కి అంగరంగ వైభవంగా రథోత్సవం జరుగుతుందన్నారు.4 తేదీ సాయంత్రం ధ్వజ అవరోహణ అనంతరం క్షేత్రపాలకులు శ్రీ ఆదిశేషాచలస్వామివారి శాంతి కల్యాణం జరుగుతాయని శ్రీ సిద్ధిగణపతి దేవస్థానం అనువంశిక ధర్మకర్త తెలియజేసారు.

# మౌంట్‌ఫోర్ట్ పాఠశాలలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం





రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యారంగం తో పాటు సమాజ సేవలో కూడా భాగస్వాములు అవుతున్న మౌంట్ ఫోర్ట్ యాజమాన్యం సేవలు అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు శుక్రవారం పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ సంస్థ వ్యవస్థాపకులు సెయింట్ లూయిస్ డి పాండ్ ఫోర్ట్ మౌంట్ ఫోర్ట్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మౌంట్ పోర్ట్ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు రక్తదాన శిబిరం ను మంత్రి అనగాని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజసేవలో ముందుండి సమాజం పట్ల విద్యార్థులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ తరహాలోనే అందరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. క్యాంపు నందు గుండె, నరాలకు, నరాలు, కీళ్ళకు కళ్ళకి సంబంధించి 470 మంది ఈ ఉచిత మెడికల్ క్యాంపును వినియోగించుకున్నారు. అంతేకాక విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం అందరిని ఎంతగానో ఆకర్షించింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వంటకాలు తినుబండారాలు తయారు చేసుకుని పాఠశాల నందు వాటిని విక్రయించి తద్వారా వచ్చిన నగదుతో రేపల్లె పట్టణంలోని అంగవైకల్యంతో ఉన్న ఉన్నటువంటి 60 మందికి వివిధ బియ్యము, చిల్లర సరుకులు అందచేశారు. ఈ మెడికల్ క్యాంపు నకు సహకరించిన విజయవాడ, మణిపాల్ హాస్పిటల్ సిబ్బందిని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య ని, రేపల్లెలోని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ సిబ్బందిని సహకరించిన అందరిని సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినుము పంటలో పల్లాకు తెగులు




నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చినమట్లపూడిలో మినుము పంటను వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు శుక్రవారం క్షేత్ర పరిశీలన చేశారు. మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు అధ్యక్షతన జిల్లా రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సయ్యద్ అక్తర్‌హుస్సేన్, ఏరువాక శాస్త్రవేత్తలు డాక్టర్ బాలమురళీధర్ నాయక్, డాక్టర్ ఉషలు క్షేత్ర పరిశీలనలో పాల్గొని మాట్లాడుతూ మినుము పంటలో పల్లాకు తెగులు ఆశించినందున దీని నివారణకు వ్యాధి సోకిన మొక్కలను పీకివేసి, వైరస్ వాహకాలుగా పనిచేసే తెల్లదోమ, తామర పురుగు, పేనుబక నివారణకు 250 గ్రా. ఎసిపేట్ లేదా తయోమిథాక్సామ్ 40 గ్రా. లేదా ఎసిడమిప్రిడ్ 40జి ఎకరానికి పిచికారి చేసి నివారించుకోవాలన్నారు. ఆకుమచ్చ, తుప్పు తెగులు నివా రణకు 400 గ్రా. మంకోజెబ్ ఎకరానికి వాడాలని, ఎక్కడైనా బూడిద తెగులు ఆశించినట్లయితే 150 గ్రా. మైక్లోబూటానిల్ పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘ అధ్యక్షుడు ఎస్‌కె అబ్దుల్, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగ శ్రీనివాసరావు, ఎంపిఇఓ వై. గంగాపార్వతి, రైతులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో యూనిఫాం సివిల్ అమలు అన్యాయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఉత్తరాఖండ్‌లో యూనిఫాం సివిల్ అమలు చేయడం చాలా అన్యాయం, దురదృష్టకరమని దీన్ని యంపీజే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఖండిస్తుంది. కోట్లాది మంది ముస్లింల అభిప్రాయాలు, మనోభావాలు, విపక్ష సభ్యుల సూచనలను పట్టించుకోకుండా జాయింట్ పార్లమెంటరీ కమిటీ రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిందని యంపీజే భావిస్తుంది. ఉత్తరాఖండ్ రాష్ట్ర యుసిసి చట్టం అమలుకు పూనుకోవడం అప్రజాస్వామికం. ముస్లిం వ్యక్తిగత చట్టం ఇస్లాంలో అంతర్భాగం, షరియత్ అప్లికేషన్ చట్టం, 1937 ద్వారా రక్షించబడింది. అయితే, యూనిఫాం సివిల్ కోడ్‌ను రూపొం దించే అధికారం ఏ రాష్ట్రానికీ లేదు, అది నేరపూరితమైన నేరం. గత ఏడాది జూలైలో ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు, బౌద్ధులు, దళితులు, ఆదివాసి సంఘాలు అన్ని యూసీసీని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరి ంచబోమని సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించి స్పష్టం చేసి ఉండటం గమనార్హం.

## నిశ్చితార్థ వేడుకలో బిజెపి నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు పివి శివా రెడ్డి గారి కుమారుని నిశ్చితార్థం వైజాగ్ ఆర్‌కె బీచ్ కాన్వెన్షన్ హల్ విశాఖపట్నంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గము శ్రీనివాసులతో కలసి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ బీజేపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్య వర్గ సభ్యులు రాజశేఖర్, వెంకటేష్, నాయకులతో కలసి పాల్గొనడం జరిగింది.

# బాతుల పెంపకమే తమ బతుకులకు జీవనాధారం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మనిషి బ్రతికేందుకు కోటి విద్యలు కూటి కొరకే అన్న సామెతను గుర్తు చేసే విధంగా జానెడు పొట్ట కోసం బాతు పిల్లల పెంపకంతోనే తమ జీవనాధారం అని ఓ గిరిజన యువకుడు తన జీవనం గురించి తనను కలిసిన సూర్య విలేకరితో వివరించారు. జిల్లాలోని సింగరాయకొండ గ్రామానికి చెందిన పేరం నరేష్ అనే గిరిజన యువకుడు తన కుటుంబ సభ్యులతో త్రిపురాంతకం మండలంలోని నాగార్జునసాగర్ ప్రధాన కాలువ ఆయకట్టు పరిధిలోగల వరి పంట కోసం భూము ల్లో నీరు నిల్వ ఉన్న వాగుల్లో బాతులు మేపుకుంటూ జీవనం చేస్తున్నామని నరేష్ తెలిపాడు. ఒక్కొక్క బాతు పిల్లను 30 రూపాయలకు కొనుగోలు చేశామని మూడు మాసాలు పెంచిన తర్వాత మార్కెట్లో విక్రయిస్తామని నరేష్ తెలిపాడు. తమ బ్రతుకు బాటకు ఏ ప్రభుత్వం అధికారం వచ్చిన తమ లాంటి వారికి ఎలాంటి చేయూత అందివ్వడం లేదని అందుకు అవసరమైన బ్యాంకుల ద్వారా రుణ సదు పాయం కూడా కల్పించడం లేదని నరేష్ వాపోయాడు. రాత్రింబవళ్లు వీడు భూముల్లోనే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నామని నరేష్ తెలిపారు. బాతులకు కనీసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడం లేదని నరేష్ తెలిపాడు. ఈ బాతులను కాకినాడ హైదరాబాద్, మద్రాస్, బెంగళూరు, ముంబై లాంటి ఇతర రాష్ట్రాలకు కూడా మాంసాహారానికి కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారని నరేష్ తెలిపారు. తమలాంటి వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి సబ్సిడీ అందజేస్తే తమ జీవితాలు మెరుగుపడతాయని నరేష్ ప్రభుత్వానికి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## 4.5 లీటర్ల నాటుసారా స్వాధీనం



నగరం, మేజర్‌న్యూస్ : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఉల్లిపాలెంలో జిల్లా ఇఎస్‌టిఎఫ్ ఎస్ఐ ఎ. శ్రీనివాసరావు, స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్‌లతో కూడిన గస్తీ బృందం శుక్రవారం పర్యటించారు. గస్తీ సమయంలో ఉల్లిపాలెం కాల్వకట్ట వద్ద అనుమానాస్పదంగా ప్లాస్టిక్ క్యానుతో వున్న మహిళను గుర్తించి, ఆమెవద్ద ఉన్న 4.5 లీటర్ల నాటుసారాయిని స్వాధీనంచేసికొని, ముద్దాయిని అరెస్టుచేశామని సిఐ శ్రీరామ్‌ప్రసాద్ తెలిపారు. గస్తీలో స్టేషన్ సిబ్బంది ఆర్. శిరీష, కె. శ్రీనివాసరెడ్డి, కె. మధుసూదనరావు, కె. వెంకటరమణ, జి. వాసుదేవరెడ్డి, కె. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాను వీడిన ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సమక్షంలో 15వ వార్డ్ కౌన్సిలర్ వీభూది సుంకన్న, 22వ వార్డ్ కౌన్సిలర్ పొట్టే రామలక్ష్మమ్మ ఇద్దరు మార్కాపురం వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన, మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణ రెడ్డి పరిపాలన దక్షత నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరామని అన్నారు.

## అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ కాకినాడ జిల్లాలో వెలసిన స్వయంభూ అన్నవరం సత్యనారాయణ స్వామిని ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సెగ్గము శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్శనార్థం వెళ్లి వ్రతం ఆచరించి స్వామి వారిని ప్రకాశం జిల్లా ప్రజలు పాడి పంటలు పుష్కలంగా ప్రసాదించాలని, అలాగే ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల పాటు పడేలా స్వామి దయ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శివాజీ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్య వర్గ సభ్యులు రాజశేఖర్, వెంకటేష్ పాల్గొనడం జరిగింది.



## బాలికల బంగారు భవితకు బాటలు వేద్దాం

### బాలల హక్కుల చట్టాలపై సదస్సులో కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు చేయకుండా బాలికలకు పదిలమైన భవిష్యత్ కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని మన అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగానే జిల్లాలో 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. బాలల హక్కుల చట్టాలపై శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఎంపిడివోలు, ఎంఈవోలు, సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్‌లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు, ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలు ఎదిగేలా 'బంగారు బాల్యం' కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. ఐసిడిఎస్ పిడి హీనా సుజన్, డిసిపివో దినేష్ కుమార్, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, డిఎల్‌డివో మహాలక్ష్మీ, డిఆర్‌డిఏ పిడి రవి కుమార్, జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, ఎస్ఏఆర్‌డిఎస్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి సునీల్, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మహర్పణ దినోత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆత్మాహర్పణ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారికంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మ హర్పణ దినోత్సవం నిర్వహిస్తామని చెప్పిన మేరకు సీఎం చంద్రబాబు నాయుడు పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మాహర్పణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు, సంఘ అధ్యక్షులు దువ్వెల మురళీ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వేమ కృష్ణమూర్తి, కోశాధికారి కంకణాల రమేష్, ఉపాధ్యక్షులు పమిడిమర్రి శ్రీనివాసులు, సహాయ కార్య దర్శిలు వల్లం కొండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు మాగులూరి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి మంచి కంటి వెంకటేశ్వర్లు, రావూరి సుబ్బారాయుడు, స్వామి వెంకట సుబ్రహ్మణ్యం, మేడ అనంత శ్రీనివా సులు, ఉగ్గు వెంకటరామయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి రాజా, మండల ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య కోశాధికారి వెచ్చ కోటయ్య, పొదిలి పట్టణ ఆర్య వైశ్యులు అమ్మవారి భక్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్,మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి కాటూరి పెద్దబాబు, సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, తానికొండ వెంకట్రావు, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుదుస్, కొండాయ పాలెం సర్పంచ్ సనబోయిన సుబ్బారావు మాధవి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, అభిమానులు, తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే

### బూచేపల్లి వాక్యాలను తీవ్రంగా ఖండించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయుకులు

దర్శి, మేజర్‌న్యూస్: అసత్యాలు, అబ్దాలు ప్రజలకు చెప్పి నమ్మించి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేసిన సంగతి ప్రజలకు తెలుసునని టిడిపి నాయకులు అన్నారు. కన్నతల్లికి, తొడ బుట్టిన చెల్లికి న్యాయం చేయని జగన్ ఇంకా ప్రజలకు ఏమి చేస్తాడని, దోచుకోవటం, దాచుకోవటమే వైకాపా సిద్ధాంతం అని టిడిపి నాయకులు అన్నారు.దర్శి నియోజకవర్గ శాసన సభ్యులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతూ చంద్రబాబు ఫెయిల్యూర్ సీఎం అని అన్నారు. ఆవిధంగా మాట్లాడటానికి మీకు సిగ్గుండాలన్నారు. అంతెం దుకు దర్శి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామల్లో సుమారు 20కోట్లరూపాయిల నిధులతో సిమెంట్ రోడ్స్ వేయడం జరిగింది.ప్రతి గ్రామంలో 90శాతం సబ్సిడీతో గోకులం షెడ్స్ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్‌లు వి.సి.రెడ్డి, పసుపులేటి దత్తాత్రియా, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న ), నియోజకవర్గ ఐ టీడీపి అధ్యక్షులు యస్.వి.రామయ్య టిడిపి నాయకులు, తెలుగు యువత గుర్రం బాలకృష్ణ, సానే సుబ్బయ్య, కర్నా శ్రీను ఊరిబింది మధు బ్రదర్స్, వివిద హెూదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



**మొదటి పేజీ తరువాయి** వారికి భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో పోషకాహార విలువలు తగ్గకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇక్కడ 21 మంది ఉన్నారని అధికారులు తెలుపగా, అందరూ కూడా మంచిగా చదువుకొని మొదటి ప్రయత్నంలోనే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి చెప్పారు. ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థులకు నైట్ డ్రెస్సులు, టవల్స్ ఇస్తామని మంత్రి ప్రకటించారు.

### వల్లూరమ్మ గుడికి రూ. 1.50 కోట్లు మంజూరు

ఒంగోలు శివారులోని వల్లూరమ్మ గుడి అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ హాస్టల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సగం పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ ఇన్ వన్ గైడులు నాలుగు రోజుల్లోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ , దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, ఏ.పి.ఈ. డబ్ల్యూ. ఎస్.ఐ.డి.సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్‌బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

## 5న ఫీజుపోరు జయప్రదం చేయాలి: మాజీమంత్రి



మద్దిపాడు, మేజర్ న్యూస్: ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని అట్టకెక్కించిందని, గత వైసిపి ప్రభుత్వం సంక్షేమానికి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం మద్దిపాడు ఘడియాపూడి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మేరుగ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన వారికీ అండగా నిలుస్తూ, చంద్రబాబు సర్కారుపై నిరసన గళం వినిపిస్తూ వైయస్సార్సీపి ఫీజుపోరు ఫిబ్రవరి 5న ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కార్యదర్శి వాకా కోటిరెడ్డి, వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు మండవ బాలచంద్ర మౌళి, గుడ్డపాతల రవి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, దొడ్డవరప్పాడు సర్పంచ్ బెజవాడ శ్రీరామ్ మూర్తి, ఎంపీటీసీ సభ్యులు పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నారా వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు పాల్గొన్నారు.

## 374 మంది గిరిజనులకు భూహక్కు పట్టాలు పంపిణీ




**మొదటి పేజీ తరువాయి** వదులుతున్నామన్నారు. గుండ్లకమ్మను నాశనం చేయడంతో చేపల వేట ఆధారంగా జీవించే కొన్ని కుటుంబాలు గత ఐదేళ్లుగా ఈ ప్రాంతాన్ని విడిచి వలసపోవడం తనను బాధకు గురి చేసిందని భావోద్వేగానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమ పెన్షన్లను పెంచడంతో పాటు పూర్తి స్థాయి వికలాంగులకు నెలకు రూ.15వేలు పెన్షన్ ఇస్తున్నామన్నారు. అద్దంకి టౌన్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు రూ.1.80లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తిస్థాయిలో బాగు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన పలువురు గ్రామస్థులు తమ సమస్యలను విన్నవించుకోగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మేదరమెట్ల గ్రామస్తులు తనకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చారని ఎన్నడూ దానిని మరచిపోలేనని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా గత ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలందరూ గమనించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ, విద్యుత్తు శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో పడ్డ బాధితుడు బాషా

వేటపాలెం, మేజర్‌న్యూస్: వాలంటీర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుమాయిన్ బాషా ఫోన్ పే అకౌంట్ నుండి యూపిఐ ట్రాన్సాక్షన్స్‌తో గురువారం రూ.97096ల నగదును సైబర్ నేరగాళ్లు తన ఎకౌంటు నుండి తస్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భాషా పై విషయాన్ని సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వాట్సప్ మాధ్యమాల ద్వారా తనకు వచ్చిన యాప్ ను టచ్ చేయటంతో ఫోన్ హ్యాకర్ చేతిలోకి వెళ్లి నగదు పోగొట్టుకోవడం జరిగిందన్నారు. వాట్సప్ మాధ్యమాల ద్వారా వచ్చిన యాప్లను ఎవరు ఇన్స్టాల్ చేసుకోవద్దని, ఇలా చేయడం వల్ల ఫోన్ హ్యాకర్ చేతిలోకి వెళుతుందని, తర్వాత మనకు తెలియకుండానే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉందని, అందరూ జాగ్రత్త వహించాలని తెలిపారు. దీనిపై 1930కు ఫిర్యాదు చేయడం జరిగిందని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారన్నారు.

## అంకమ్మ తల్లి దేవస్థానంకు శంకుస్థాపన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో నూతనంగా అంకమ్మ తల్లి దేవస్థానంకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్, మనోహర్, గ్రామ ఎంపీటీసీ నాగలక్ష్మి ఈ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అంకమ్మతల్లి దేవస్థానం నిర్మాణ పనులు కూడా వేగవంతంగా చేపట్టేందుకు గ్రామస్తులు నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ శంకుస్థాపనకు భక్తులు గ్రామ ప్రజలు అక్కడికి చేరుకున్నారు.

## ఎస్‌సి, ఎస్‌టిలపై వివక్షత చూపొద్దు

ముండ్లమూరు, మేజర్ న్యూస్: అంటరానితనం అమానుషమని, ఎస్సీ, ఎస్టీలపై వివక్షత చూపవద్దని తహసిల్దార్ జె.లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఉల్లగల్లు ఎస్సీ కాలనీలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందినప్పటికీ మారుమూల గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలపై వివక్షత వివిధ రూపాలలో కొనసాగుతుందని, వివక్షతను రూపుమాపటానికి ప్రభుత్వం అనేక చట్టాలు తెచ్చినప్పటికీ ఇంకా కొన్ని గ్రామాల్లో వివక్షత కొనసాగుతుందని, ఎస్సీ, ఎస్టీలపై వివక్షత చూపటం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐపిఎస్ఆర్ మూర్తి, వీఆర్వో పెద్దన్న, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో రూ.96 లక్షల నిధులు మంజూరు

బల్లికురవ, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.96లక్షలు మంజూరు చేయటం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ నిధులను దేవాదయశాఖ సిజిఎఫ్ ఫండ్ నుండి కేటాయిస్తూ ఈ మేరకు దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీలకు ఆతీతంగా చీమకుర్తి అభివృద్ధికి కృషి చేస్తా

### మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పార్టీలకు అతీతంగా చీమకుర్తి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడతానని, మీరందరి సహకారం కావాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ చీమకుర్తి మున్సిపాలిటీలో నిధులు తక్కువగా ఉన్నాయని, చీమకుర్తి అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డి. ఎం.ఫ్)నుండి నిధులు మంజూరు చేసేందుకు జిల్లా కలెక్టర్‌ను కోరుతానన్నారు. వచ్చే నిధులతో చీమకుర్తి మున్సిపాలిటీకి కావలసిన రోడ్లు డ్రైన్స్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సమావేశంలో తెలియజేశారు. గత సమావేశంలో 16 అంశాలను ఆమోదించకుండా ఉన్న వాటిని, ఈ సమా వేశంలో కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్ బాబురావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కాలనీలోని స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మరో కౌన్సిలర్ మాట్లాడుతూ చాకలికుంటలో అక్రమంగా చేపలు పెంచుతున్నారని, వాటిల్లో చికెన్ వేస్ట్ వేయడంతో, ఆ ప్రాంతం కలుషితంగా తయారైందని చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కౌన్సిల్ సమావేశానికి తొలిసారిగా ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకావడంతో ఆయనను పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమీషనర్ రామకృష్ణ మేనేజర్ పోతురాజు, ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే నారాయణరెడ్డి అధికారులకు ఆదేశం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలో ఈనెల 4న జరిగే రథ సప్తమి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలి యజేశారు. శుక్రవారం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమా వేశం నిర్వహించారు. మాడ వీధుల్లో స్వామి వాహనాలు తిరిగే సమయంలో పోలీస్, మున్సిపల్, విద్యుత్ అధి కారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలక్కుండా ముందస్తుగా జాగ్రత్త లు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు చీరాల ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితోపాటు తోటవారిపాలెం గ్రామానికి చెందిన సుమారు 400 కుటుంబాలు చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను మర్యాద పూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు చూసి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవుతున్నారని అందరం కలిసి చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడపదామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్ది వెంకట బుజ్జేశ్వరరావు, కౌతవరపు జనార్దన్, రామకృష్ణ, డేటా నాగేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల నల్ల గాంధీ బొమ్మ వద్ద ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానంలో ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలను సమర్పించి, అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ వారు ఎమ్మెల్యే కొండయ్యని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గుంటూరు మాధవరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజబలి శ్రీను భక్తులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా టిడిపి గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులకు టిడిపి అండగా ఉంటుందని, యువగళంలో నారా లోకేష్ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను టిడిపి ప్రభుత్వం ఏర్పడిన అధికారికంగా ఆత్మార్పణ దినోత్సవంను ప్రకటిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేర్చి శుక్రవారం అధికారిక ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శిలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొని ముందుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రాణంకన్నా మానమే గొప్పదని 102 ఆర్యవైశ్య పుణ్యదంపతులకు మోక్ష ప్రాప్తి కలిగించి, శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలి అన్నారు. దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారు అని కొనియాడారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీ దేవీ ఆత్మార్పణ చేస్తూ అగ్ని ప్రవేశం చేశారన్నారు. యువగళంలో మన ప్రియతమ నాయకులు నారా లోకేష్ హామీ ఇచ్చినట్లుగా ఈ (మాఘ శుద్ధ విదియ) రోజుని ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవి అమ్మవారి ప్రభుత్వ అధికారిక ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి వాసవి అమ్మవారి ఆశీస్సులు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని తూర్పు గం గవరం గ్రామంలో ఆర్యవైశ్యబజారులో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమే శ్వరి అమ్మవారి ఆలయం లో ఆత్మార్పణ దినోత్సవ ఉత్సవం ఘనంగా నిర్వ హించారు. ఆలయ పూజా రి బెల్లంకొండ శ్రీనివాస్ అమ్మవారికి పసుపు కుంకుమ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలోని ఆర్యవైశ్యులంతా అమ్మవారిని దర్శించు కుని ప్రసాదాలు స్వీకరించారు. ఆల య కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని అమ్మవారిశాల ఆల యంలో స్థానిక శాస నసభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలుగు దేశం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించటంతో నియోజకవర్గ ఆర్యవైశ్య సోదరులు ఎన్డీయే ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియచేస్తూ అమ్మవారి ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది: మంత్రి అనగాని





రేపల్లే, మేజర్‌న్యూస్: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అలాంటి వృత్తిని చేపట్టి ఎం దరో విద్యార్థులు జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యా యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని 3వ వార్డు మున్సిపల్ హై స్కూల్ లో ఉపాధ్యాయులుగా సేవలందించిన గొల్లపూడి నాంచర య్య ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ పాల్గొని ఉపాధ్యాయ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ మున్సిపల్ హై స్కూల్ లో విద్య ను అభ్యసించిన వారు ప్రస్తుతం ఉన్నతమైన స్థితిలో ఉన్నారని అలాంటి వారిగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల దరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. నాంచారయ్య మాస్టారు ఎందరో విద్యార్థులకు విద్యను అందించి వారి జీవితాలలో ఉన్నత పదవులు అధిరోహించే విధంగా తీర్చిదిద్దారని పదవి విరమణ ప్రతి ఒక్కరు చేయవల సిందే కొంత బాధతో కూడినప్పటికీ ప్రభుత్వ నిబంధన ప్రకారం నడుచుకోవాలని ఇప్పటినుంచి కుటుంబ సభ్యులతో గడుపుతూ మంచి ఆరోగ్యంతో నిండు నూరే ళ్ల వర్ధిల్లాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలది తల్లిలాంటి బాధ్యత

- బాధ్యతగా పని చేసి మంచి గుర్తింపు పొందాలి
- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: తల్లి లాంటి బాధ్యత ఆశా కార్యకర్తలదని బాధ్యతగా పని చేసి మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో 6 మండలాల పిహెచ్‌సి వైద్యాధికారులు, ఆశ కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వాసుపత్రి వైద్యులు లేక సౌకర్యాలు లేక కునారిల్లుతున్న దశ నుంచి దాతల సహకారంతో కార్పొరేట్ తరహా హాస్పిటల్‌గా రూపుది ద్దాం అని తెలిపారు. రాష్ట్రంలోనే మొదటగా కంగారు మదర్ కేర్(కెఎమ్‌సి)విధానాన్ని కనిగిరి ప్రభుత్వాసు పత్రిలోనే ఏర్పాటు చేసిన ఘనత తనదన్నారు. వైద్యులు, మత్తు డాక్టర్‌ను హాస్పిటల్‌కు తీసుకువచ్చేం దుకు 4 నెలల సమయం పట్టింది. ప్రస్తుతం ప్రభుత్వా స్పత్రిలో కార్పొరేట్ వైద్యం ఉచితంగా పొందవచ్చునని తెలియజేశారు. ఈ కష్టానికి మీ సహకారం తోడైతే మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. ప్రతి తల్లికి గర్భిణిగా ఉన్న కాలం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కాన్పు జరిగేలా కృషి చేసిన ప్రతి ఆశ కార్యకర్తకు 1000 రూపాయలు ఇంటెన్సివ్ ఇస్తానని ప్రకటించారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రభుత్వాసుపత్రికి ప్రదర్శనగా తరలివెళ్లి అక్కడ అందుతున్న వైద్య సేవలు, కంగారు మదర్ కేర్ విధానం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఆశ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సృజన, వైద్యాధికారులు ప్రియర్ష నంద, స్వప్న, మంజుల, హైమవతి, జివి ఫణి, ఎమ్‌వి జయకుమార్, సందీప్, ఫిరోజ్, మహేష్, తులసీదాసు, 6 మండలాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం: ఏఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జెండా ఎగురవేసి ప్రారంభించారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్స్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అధికారులు సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించి అడిషనల్ ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం క్రీడాకారులతో స్పోర్ట్స్ మీట్ ప్రతిజ్ఞ చేయించి శాంతికి చిహ్నమైన తెలుపు కపోతములు ఎగురవేశారు, క్రీడా పోటీలు ప్రారంభానికి సూచికగా బెలూన్ లను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ జెండా ఊపి పురుషుల 100 మీటర్ల పరుగు పందేన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వార్షిక పోలీస్ గేమ్స్%ఉ% స్పోర్ట్స్ మీట్ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. శుక్రవారం నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు 3 రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందిలతో పోటీలలో పాల్గొన్నారన్నారు. వారిని 5 బృందాలుగా విభజ ంచి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం పోలీస్ శాఖలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయని ఆ ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడాపోటీలలో పాల్గొనాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే స్పోర్ట్స్ మీట్ కు పంపడం జరుగుతుందన్నారు.

**పోలీసు అధికారులకు సిబ్బందికి నిర్వహించబడే పోటీలు:**

పురుషుల కోసం నిర్వహించు ఆటలు, అథ్లెటిక్స్: (1) వాలీ బాల్ (2) కబడ్డీ (3) టగ్ ఆఫ్ వార్ (4) క్రికెట్ 5) షటిల్ బ్యాడ్మింటన్, (6) లాన్ టెన్నిస్, (7) 100 మీటర్ల పరుగు, (8) 200 మీటర్ల పరుగు, (9) 400 మీటర్ల పరుగు, (10) 800 మీటర్ల పరుగు, (11)1500 మీటర్ల పరుగు, (12) 4 %x% 100 రిలే పరుగు (13) లాంగ్ జంప్, (14) హై జంప్, (15) షాట్ పుట్ (16) జావెలిన్ త్రో, (17) డిస్కస్ త్రో మహిళల కోసం నిర్వ హించు ఆటలు, అథ్లెటిక్స్:(%1%) 100 మీటర్ల పరుగు, (2) 200 మీటర్ల పరుగు, (3) 400 మీటర్ల పరుగు, (4) 800 మీటర్ల పరుగు, (5) 4 %x% 100 రిలే పరుగు, (6) షాట్ పుట్, (7) డిస్కస్ త్రో, (8) జావెలిన్ త్రో, (9) లాంగ్ జంప్, 10) షటిల్ 11) బ్యాడ్మింటన్. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల, సీసీఎస్ డిఎస్పీ లు మోయిన్, రామాంజనేయులు, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి పలువురిని పరామర్శించారు. ముందుగా కొమ్మినేనివారిపాలెం గ్రామ తెదేపా నేత చింతల శ్రీనివాసరావు తండ్రి సుబ్బయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా నక్కబొక్కలపాడు ఎస్సీ కాలనీలో జంద్రాజుపల్లి పిచ్చయ్య అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి పిచ్చయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నక్కబొక్కలపాడు జంద్రాజుపల్లి నాగేశ్వరరావు సతీమణి కోటమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా కోటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు మల్లినేడి గోవిందరావు, నక్కబొక్కలపాడు గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య, దర్శి రామస్వామి తదితరులు ఉన్నారు.

# తెలుగువారు గర్వించదగ్గ నటుడు బాలకృష్ణ: ఎమ్మెల్యే



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని, తెలుగువారు గర్వించదగ్గ నటుడుగా పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి నటరత్న పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు పేర్కొన్నారు. నటరత్న నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదు ప్రకటించిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని వెంకట నారాయణ బజార్ అన్నా క్యాంటీన్ వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన గొప్పనటుడు. ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ఇవ్వడం ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణం. బాలకృష్ణ కేవలం నటుడిగానే కాకుండా, తన తండ్రి నందమూరి తారక రామారావు గెలుపొందిన హిందూపురం నుంచి మూడుసార్లు శాసనసభ్యులు ఎన్నికైన బాలకృష్ణ రాజకీయాల్లో కూడా తన తండ్రికి తగ్గ తనయుడిగా వెలుగుందుతున్నారని కొనియాడారు. నటరత్న నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ బిరుదు వచ్చిన సందర్భంగా రెండురోజులపాటు అన్నా క్యాంటీన్లో భోజన సదుపాయాలను ఎన్టీఆర్ విగ్రహ కమిటీ కన్వీనర్ పిడికిటి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, షేక్ సలాం, చేకూరి వీరాస్వామి, కాకుమాని మాల్యాద్రి, మధిర మధు, షేక్ నజీర్ పలువురు పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయానికి అంగవైకల్యం అడ్డుకాదు






**ఆత్మ విశ్వాసమే ఊపిరిగా నూతన శకానికి నాంది పలుకుతున్న విభిన్న ప్రతిభావంతులు**

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

**గ్రంథాలయం భవనం ఏర్పాటు చేస్తా : చైర్మన్ గోనుగుంట్ల**

**శిబిరానికి అనూహ్య స్పందన**

దర్శి, మేజర్‌న్యూస్: విజయానికి అంగ వైకల్యం అడ్డుకదాని, ఆత్మ విశ్వాసమే ఊపిరిగా అనితర సాధ్యమైన మార్గంలో పయనిస్తూ నూతన శకానికి నాంది పలకాలని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శిలోని ఆర్ అండ్ బంగ్లాలో శుక్రవారం విభిన్న ప్రతిభ వంతులు గుర్తింపు శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచారని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాల ఎంపిక ప్రక్రియ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి ఐన్‌స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ నుంచి నిక్ ఉయిచిచ్, ఇరా సింఘాల్ వరకూ ఇలా విభిన్న ప్రతిభా వంతులైన వారంతా విజేతలుగా నిలిచారు. పరిపాలనాదక్షత గలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రజల మేలుకు రాజకీయాల్లోకొచ్చిన సమర్ధ నాయకుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా యువసత్తా నిరూపించి మంత్రిగా ప్రజల మన్ననలు అందుకుంటున్న నారా లోకేష్ నాయకత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగడం ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. ప్రభుత్వం నెలవారీ పింఛన్ గా ఒక్కో విభిన్న ప్రతిభావంతునికి రూ.6 వేలు, అదే పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ.15వేలు చొప్పున పంపిణీ చేయడం మెచ్చుకోదగిన విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలి. ఈనెల 27 నుండి 31 వరకు అలింకో సంస్థ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరిన విధంగా త్వరలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి తోటి వ్యక్తిగా ఎల్లప్పుడూ మీవెంట ఉండి కృషి చేస్తానని మన కూటమి ప్రభుత్వం మనందరి అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఆయన వివరించారు. ప్రజల హృదయాల్లో గెలిచిన డాక్టర్ లక్ష్మి దర్శి అభివృద్ధికి పడుతున్న తపన అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎడి అర్చన, విభిన్న ప్రతిభవంతల నాయకులు సందు వెంకటరావు, పూసల ఓబయ్య వివిద హెూదాల్లో ఉన్న నాయకులు, దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి విభిన్న ప్రతిభావంతుల, టి.జి, వయో వృద్ధులు అధిక సంఖ్యలో హాజరై, వారి అర్హతకు తగిన పరికరాలను నమోదు చేపించుకున్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులను వెంటనే హాస్పటిల్‌కు తరలించాలి

## రిమ్స్, సంఘమిత్ర, కిమ్స్ వైద్యశాలల్లో రవాణా శాఖాధికారులు అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం గుడ్ సమ్మారిటన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిమ్స్ వైద్యశాల, సంఘమిత్ర హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్స్, నర్సులు వారి సిబ్బంది, హాస్పిటల్స్‌కు వచ్చిన రోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారి కె. రామచంద్రరావు మాట్లాడుతూ రహదారి ప్రమాదంలో క్షతగాత్రులైన వారిని సమీప హాస్పిటల్‌కు తీసుకుతీసుకెళ్లిన వారిని గుడ్ సమ్మారిటన్ పిలవబడతారని, వారికి కేసులు కానీ మరల విచారణకు పిలవడం కానీ ఉండదన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం వారిచే రూ 5 వేలు బహుమానం అందజేస్తామన్నారు. అనంతరం హాస్పిటల్ నందు రహదారి మాసోత్సవ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రహదారి భద్రత అవగాహన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనం తనిఖీ అధికారులు కె.రామచంద్రరావు, ఏ.కిరణ్ ప్రభాకర్, ఎల్. సురేంద్ర ప్రసాద్, సహాయ వాహన తనిఖీ అధికారులు యు.ధర్మేంద్ర, బి.భానుప్రకాష్, ఏవో శ్రీనివాసులు, రవాణా శాఖలో హెూంగార్డులు పాల్గొన్నారు.

# నూతన డిజీపి హరీష్‌కుమార్‌గుప్తాను కలసిన జిల్లా ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా పదవి బాధ్యతలను స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో కలిసి పూల మొక్కను అందజేశారు.



# అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్ న్యూస్ : పట్టణంలోని పెద్ద బజారులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్రవిద్యా, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియ జేశారు. శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరూ కలగాలని దుష్టులను శిక్షించి మంచి వారిని రక్షించడానికి జగజ్జనని శ్రీ కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారు.. కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ వాసవి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు, మురారిశెట్టి సుధీర్, కోత్తూరి వెంకట సుధాకర్, కోట నరసింహం, కోటా కిషోర్, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ళ వేణు, తాతా లక్ష్మీనారాయణ, కాకుమాని ప్రవీణ్, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధు, ముచ్చు శ్రీను, బెజవాడ ప్రసాద్ వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ మరియు పార్టీ నాయకులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఆత్మార్పణ దినోత్సవ ఉత్సవంలో ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవ ఉత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం అర్చకులు ఎమ్మెల్యే నారాయణరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5 గం.ల నుంచి సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహిళలు లక్ష లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)నుండి అమృతలూరు మండలం, ఇంటూరు గ్రామానికి చెందిన గుమ్మడి శ్యాంసన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు.సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ ఓ సి)చికిత్స కోసం బిల్ ను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వో సి రూపం లో రూ.1,00,391లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని గుమ్మడి శ్యాంసన్ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి,వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు అందించారు.

## సాంకేతిక లోపంతో రైల్వే గేట్ తెరుచుకోక నిలిచిన ట్రాఫిక్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సాంకేతిక లోపంతో వేమూరు రైల్వే గేటు వేసిన తర్వాత తె రచు కోక పోవడంతో తెనాలి- కొల్లూరు ప్రధాన రహదారిపై వాహనాలతో ట్రాఫిక్ నిలిచిపోయింది.శుక్రవారం సాయంత్రం గం6:30లకు రేపల్లె నుంచి గుంటూరు వెళ్లే పాసింజర్ రైలు కు గేటు వేశారు.సాంకేతిక లోపం వల్ల గేటు అర్ధగంట పాటు తెరచుకోకపోవడంతో వందలాది వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి.ఈ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో వేమూరు మెయిన్ రోడ్డు రద్దీగా మారి వాహనదారులు ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం రైల్వే అధికారులు మరమ్మతులు చేసి సాంకేతిక లోపం తెలుసుకొని గేటును తెరవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పులిని సన్మానించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల ఇ ఓ పి ఆర్ డి పులి శరత్ కుమార్ శుక్రవారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించిన యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ తిరువీధుల శంకర ప్రసాద్, బుడ్డి శ్రీనివాసరావు, గేరా రమేష్.

# రసాభాసగా కౌన్సిల్ సమావేశం



చీరాల, మేజర్‌న్యూస్: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస చోటు చేసుకుంది. ఆజెండాలోని పలు అంశాలపై టీడీపీ వైసీపీ కౌన్సిలర్స్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. టీడీపీ కౌన్సిలర్ సత్యనందంను సభ నుండి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు సస్పెండ్ చేశారు. గత కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ సిటును అగౌరవపరుస్తూ మాట్లాడరని 3 నెలలు పాటు సస్పెండ్ చేసినట్లు చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. చైర్మన్ శ్రీనివాసరావు అగౌరవంగా మాట్లాడడమే కాక తనను అన్యాయంగా సస్పెండ్ చేశారని 31వ వార్డ్ కౌన్సిలర్ సల్లూరి సత్యానందం తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమై లక్ష్యంగా కృషి చేస్తుందని, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయలను వెచ్చించిందని ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ సభను నిర్వహించుకోవాలని కౌన్సిలర్ సత్యానందం సస్పెండ్‌ను చైర్మన్ శ్రీనివాసరావు వెనక్కి తీసుకోవాలని తెలిపారు. చైర్మన్ సభను బాయ్ కాట్ చేసి వెళ్లిపోయారు.

## ఉద్యోగ వృత్తిలో మన్నేపల్లి చిన్ని సేవలు అభినందనీయం



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విధులపట్ల అంకితభావం పనిచేసి అధికారులు,ప్రజల మన్ననలు పొంది ఉద్యోగ వృత్తిలో ఆదర్శంగా నిలిచిన మన్నేపల్లిచిన్ని అభినందనీయులని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలు, పలువురు ప్రముఖులు అన్నారు. శుక్రవారం మండలంలోని అరివేముల ఆయుర్వేద వైద్యశాల యందు సహాయకునిగా పనిచేస్తూ ఉద్యోగవిరమణ చేస్తున్న మన్నేపల్లి చిన్ని పదవీవిరమణ అభినందనసభ అరివేముల గ్రామంలో జరిగినది.ఈసందర్భంగా పలువురు అధికారులు, కుటుంబ సభ్యులు, అభిమానులు మన్నేపల్లి చిన్ని రమణమ్మ దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉద్యోగవృత్తికి అంకితభావంతో పనిచేసి క్రమశిక్షణతో ఉన్నతాధికారుల ప్రజల మన్ననలు పొందినపుడు వృత్తికి న్యాయంచేసి సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా చిన్ని రమణమ్మ దంపతులను కుటుంబసభ్యులు అభిమానులు ప్రత్యేకంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె ఏడుకొండలు, పలువురు కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

# మాదిగలపై దాడులు చేస్తే ఉద్యమిస్తాం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని మానేపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం ఎస్సి మాదిగ కూలంకి చెందిన కొండా అశోక్ పై అదే గ్రామానికీ చెందిన అగ్ర కులానికి చెందిన కొందరు యువకులు విసక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచిన విషయంపై శుక్రవారం పుల్లలచెరువు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఖండించారు. దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిపాటి ఓబుల మాదిగ మట్లాడుతూ మాదిగ జాతిలో పుట్టిన వారు ఎవరు ఎవరికి హానిచేసేవారుకాదని అన్నారు.స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన దళితులపై దాడులు తగ్గలేదని అన్నారు. మానేపల్లి ఘటనలో నిందితులపై కేసు నమోదు చేశారని అన్నారు కానీ ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని అన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు మాదిగ, ప్రసాద్ మాదిగ, ఆంజనేయులు మాదిగ, మరియదాసు మాదిగ, యేసేబు మాదిగ, నాగేష్ మాదిగ, కృపాదనం మాదిగ, బక్కయ్య మాదిగ, తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్‌పై శిక్షణ



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని గోగినేనివారి పాలెం గ్రామంలో శుక్రవారం కొండేపి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పొగాకు రైతులకు పొగాకు ఆకు రేలుచుట, క్యూరింగ్, గ్రేడింగ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పొగాకు రైతాంగం చేపట్టాల్సిన వివిధ యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. పొగాకులో అన్య పదార్థములు అనగా గుట్కా, కైని, సిగరెట్, బీడీలు, చాక్లెట్లు, ఇతర ప్లాస్టిక్ పదార్థములు, ఎరువుల బస్తాలు, నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆకు రెలిచేటప్పుడు మొక్క క్రింది భాగంలోని ఆకులో గడ్డి, కలుపు మొక్కలు కలవకుండా జాగ్రత్తలు, ఆకు అల్లే ప్రాంతము, షెడ్లను పరి శుభ్రంగా ఉంచుకొనుట, గ్రేడు చేసిన పొగాకు బేళ్లు కట్టున పుడు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లోనూ కాగితాలను ఉప యోగిం చరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ సాగర్ బాబు, మోతిలాల్ కొండలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు అట్రాసిటీ యాక్ట్ ఏర్పాటు చేయాలి: మిరియం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీలకు ఏర్పాటు చేసిన అట్రాసిటీ యాక్టును బీసీలకు కూడా అట్రాసిటీ యాక్టును ఏర్పాటు చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 శాతం ఉన్న బీసీలు కులవృత్తులపై ఆధారపడి జీవిస్తూ ఓసీల ద్వారా ఎన్నో అవమానాలు పడుతున్నారని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఓసీలు ప్రవర్తిస్తున్నందున వెంటనే



బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని తీసుకు రావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో బీసీలపై హత్యలు దాడులు మానభంగాలు అధికమయ్యాయని, వీటన్నింటికీ ఏకైక పరిష్కారం బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని ఏర్పాటు చేయటమేనన్నారు. ఎప్పుడైతే అట్రాసిటీ చట్టం వస్తుందో అప్పుడే బీసీలు ఆత్మగౌరవంగా జీవించగలరని శ్రీనివాసులు తెలిపారు.

## శరన్నవరాత్రి మహోత్సవాలు

3భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీబాలా త్రిపుర సుందరి సమేత హేమ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానంలో జనవరి నెల 30వ తేదీ నుండి శ్రీ శ్యామలా దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభమయ్యాయని నిర్వాహకులు అల్లం వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిబ్రవరి 8 వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 8:30 వరకు ఉత్సవాలు జరుగుత యాన్నారు. అల్లం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఝాన్సీ రాణి,కె.వి.రామారావు, నాగరాజకుమారి,ఉష ల సహకారంతో బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం వారి నిర్వహణలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.మొదటి రోజు కార్యక్రమంలో నాగలక్ష్మి,లక్ష్మి రమాకుమారి,శ్రీదేవి దాక్షాయని,పద్మ మల్లేశ్వరి,వరలక్ష్మి కోటిలింగమ్మలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సిఎస్ పురం రైతుసేవాకేంద్రం పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో శుక్రవారం రాష్ట్రప్రభుత్వం పశు,జీవ సంరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశుఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, పశువైద్యసిబ్బంది గేదెలు, గొర్రెలు, మేకలను పరీక్షించి అవస రమైన వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేసి సన్నజీవాలకు నట్టల నివారణ మందు వేశారు. ఈ కార్యక్రమ ంలో డాక్టర్ షేక్ మునీర్, పలువురు నాయకు లు, పశువైద్య సిబ్బంది ఆది, హనుమ ంతు, శివనారాయణ, గౌస్య, నూర్జహాన్, నవీన్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో జరుగుమల్లి పశు వైద్యాధికారి జె.శ్రావణి ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా ఆరోగ్య వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు 95 పశువులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే దూడలకు గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తాగించినట్టు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాలలో ప్రతి సచివాలయంలో వెటర్నరీ సహాయకులు అందుబాటులో ఉంటారని పశువులకు వ్యాధులు సోకే సమయంలో సమాచారం అందించాలని పశుపోషకుల యాజమాన్యాలకు రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## జర్నలిస్ట్ కిషోర్ మరణం పత్రికా రంగానికి తీరని లోటు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అకాలమరణం చెందిన జర్నలిస్ట్ కిషోర్ మృతదేహాన్ని శుక్రవారం వెలిగండ్ల వారి గృహం నందు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబుతో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి యూనిట్ అధ్యక్షులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏండ్లపాటు పాత్రికేయ వృత్తికి నిబద్ధతతో సేవలందించిన కిషోర్ మరణం పత్రికా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు పత్రికలలో వార్తలు ప్రచురించి బాలల సంక్షేమానికి తోడ్పడ్డారని అన్నారు. మంచి మిత్రుడును కోల్పోయమని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ముగిసిన పశువైద్య ఆరోగ్య శిబిరం

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో ఈ నెల 20 తేదీ నుండి 31 తేదీ వరకు మండలం లోని అన్ని పంచాయితీల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరములో సుమారు 10000 గేదలు 36000 జీవాళకి నట్టల నివారణ నులిపురుగుల మందులు అందజేయటం జరిగిందని గురవాయపాలెం పశువైద్యాధికారి మంచి గల మని శేఖర్ పేర్కొన్నారు. మండలంలోని దాసరిపల్లి గ్రామంలో జరిగిన పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాధులకి నివారణ టీకాలు, గర్భ నిరోధక చిక్కిచాలు అందించటం జరుజిందని, గర్భ నిర్ధనన పరీక్షలు చేయ్యటం జరిగిందని తెలిపారు., ప్రభుత్వం ప్రవేశ పెట్టిన, మిని గోకులం, పశు గ్రాసము సాగు, పశు భీమల గురించి, పశు పశు పోషకులకు అవగాహన కల్పించటం జరిగింది. కార్యక్రమంలో కుంచేపల్లి సర్పంచ్ వరికుంట, కాంతమ్మ, డివఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనీల్ టిడిపి నాయకులు చీద నరసింహారావు, పొదిలి మైనార్టీ నాయకులు, షైక్ సంధాని, గ్రామ పశు పోషకులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బడ్జెట్‌లోనైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, తద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.అశోక్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఒంగోలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద గల సాగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఏ. అమ్మయ్య, పి. ఆంజనేయులు, పిపి రంగారెడ్డి, నాయకులు వినయ్, నాగలక్ష్మణ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన వరికుంట్ల అనిల్

పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తాసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డిని శుక్రవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తహసీల్దారును సన్మానించిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ వార్డు సభ్యులు రోల్లా శ్రీను, ముగుచింతల మాజీ సర్పంచ్ గోరంట్ల రమణయ్య చౌదరి, మండల యువ నాయకులు కట్టా బ్రహ్మ రెడ్డి తదితరులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాత్ముని వర్ధంతి రోజున నిర్భాగ్యులకు 'సేవ చేయడమే' ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ పి. గోపీచంద్ అన్నారు. భారత జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో నిర్వహించిన గాంధీవర్ధంతి సందర్భంగా కుష్టు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్త కుటుంబాలకు సహాయ శిబిర నిర్వహణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపీ చంద్ మాట్లాడుతూ మహాత్మాని అహింస సిద్ధాంతం ప్రపంచానికే ఆదర్శనీయమని అన్నారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చలువది బదరీ నారాయణ, లయన్స్ డిస్ట్రిక్ట్ పూర్వ గవర్నర్ పి విజయకుమార్ రెడ్డి, వైస్ గవర్నర్ ఆర్ లక్ష్మీనారాయణ, యు టి ఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కాలం సుబ్బారావు తదితర వక్తలు మాట్లాడారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. 50మంది కుష్టు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు బట్టలు, కంచము, గ్లాసు, భోజనం ఉన్న కిట్లను పంపిణీ చేశారు. ఒక పేద మహిళలకు జీవనోపాధికై కుట్టు మిషన్ అందజేశారు. యన్ సి సి విద్యార్థులకు యూనిఫామ్ కొరకు 25 వేల




రూపాయలు అందజేశారు. స్థానిక బాలికల గురుకుల పాఠశాలకు పాతిక వేల రూపాయల గ్రైండర్ను బహుకరించారు. ఇద్దరు బధిరులకు వినికిడి పరికరాలను అందించారు. ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ పొయ్యి, వంట పాత్రలు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు లయన్ నూనె హేమ సుందర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, చీమకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ చల్లా అంకులు, లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, సెక్రటరీ ఎస్ అంజిరెడ్డి, ట్రెజరర్ సిహెచ్ పార్థసారథి, గెలాక్సీ క్లబ్ సెక్రటరీ బి ఆంజనేయులు, కోశాధికారి ఆలపాటి నరసింహారావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ఖాదర్ భాషా, జె.వి.వి అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, యాకోబు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా మండవ మురళీకృష్ణ వివాహ వార్షికోత్సవ వేడుకలు

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మున్సిపల్ హైస్కూల్ నందు పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఒంగోలు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మేడా శ్రీనివాసరావు మాట్లాడుతూ తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలను ఏకాగ్రతతో చదవటమే కాకుండా ఆ పాఠాలను తన తోటి విద్యార్థులకు కూడా చెప్పినప్పుడు లేదా చర్చించినప్పుడు ఆ పాఠాలు విద్యార్థులకు ఎక్కువ కాలం గుర్తు ఉండటంతో పాటు మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. మండవ మురళీకృష్ణ సవిత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు టీచర్స్ సురేష్, రాజ్యలక్ష్మి, రమణ, చిక్కాల కిరణ్ కుమార్, ఎక్స్ ఆర్మీ ఆఫీసర్ కూనం శెట్టి చక్రవర్తి, సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ జనసేవ శ్రీనివాసరావు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# పేస్‌లో డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్, అప్లికేషన్స్‌పై అవగాహన సదస్సు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 15 సంవత్సరాల అనుభవం కలిగిన లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ టి. అనిల్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రెసెంట్ హెల్త్‌కేర్, ఆటోమోటివ్, సెక్యూరిటీ వంటి రంగాలలో ఆటోమేటెడ్ ఇమేజ్ విశ్లేషణకు పెరుగుతున్న డిమాండును తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. అప్పారావు, కార్యక్రమ సమన్వయకర్త కే.లావణ్య, ఇతర అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులకు రక్ష పశు ఆరోగ్య శిబిరాలు

పొదిలి, మేజర్‌న్యూస్:పశువులు వ్యాధుల బారిన పడకుండా పశుఆరోగ్య శిబిరాలు దోహదపడతాయని జిల్లా పశు సంవర్ధక శాఖ శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబీ రాణి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై పశు ఆరోగ్యశిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా 97 దూడలకు నట్టాల నివారణ మందు తాపించటంతో పాటు, 30 గేదలకు గర్భకోశవ్యాధుల నివారణ మందులు ,100 గేదలు మరియు 1850 గొర్రలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పొదిలి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా



మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ ,శ్రీనివాసులు, ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి వేణు, కాకర్ల పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కృష్ణమోహన్, గ్రామ నాయకులు ప్రసాద్, అంజయ్య, లక్ష్మీ నారాయణ, గోపాలమిత్ర జి రాంబాబు, పశువైద్యశాల సిబ్బంది రాఘవ, శివ ,గురవయ్య ,రైతులు పాల్గొన్నారు.

## సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్ట్‌లో ప్రణయ్‌సాయి పుట్టినరోజు వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రణయ్ సాయి పుట్టినరోజు సందర్భంగా అమ్మానాన్న మాదాల కోటేశ్వరరావు అనిత దంపతుల ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్‌లోని సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నందు దివ్యాంగులకు భోజనం వసతి ఏర్పాటు చేశారు. ప్రణవ్ సాయి పుట్టినరోజు దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సేవా సేవ కార్యక్రమంలో మండవ సవిత, మారెళ్ళ రాజేశ్వరి, షేక్ సర్దార్ షహనాజ్, జనసేన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సిఐని సన్మానించిన అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ టి వెంకటేశ్వర్లును శుక్రవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యులు రోళ్ల శీను ఉన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డిని శుక్రవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తహసీల్దారును సన్మానించిన వారిలో జిల్లా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఎం ఏ ఆఖీబ్ అహ్మద్, షేక్ బందీ సాహెబ్, భాషా తదితరు ఉన్నారు.

## స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల బీసీ, కాపు, బలిజ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులాల వారందరూ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయాలి

## విశాఖ స్టీల్ ఉక్కును పరిరక్షించాలి - పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### ఒంగోలులో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ జాతాలకు ఘన స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ విభజన హామీలను అమలు చేయాలని, విశాఖ స్టీల్ ఉక్కును పరిరక్షించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాల డిమాండ్ చేస్తూ చేపట్టిన సిపిఎం రాష్ట్ర 27 మహాసభల ప్రచార జాతాలు నేడు ఒంగోలుకు చేరాయి. ఆ జాతాలకు ఆ పార్టీ ప్రకాశం జిల్లా కమిటీ నగర కమిటీలు ఘనంగా స్వాగతం పలికాయి. తొలుత విశాఖ ఉక్కు పరిరక్షణ జాతాకు పాత గుంటూరు రోడ్డు ఏ వన్ కన్వెన్షన్ హాల్ వద్ద పార్టీ జిల్లా కమిటీ నగర కమిటీ ఘన స్వాగతం పలికింది. నెల్లూరు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో రామస్వామి మాట్లాడారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మే నిర్ణయం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు స్థాపనకు తొలుత త మెడికల్ విద్యార్థులు పోరాటం చేసిన సంఘటన గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో 50 మంది కమ్యూనిస్టు శాసనసభ్యులు, ఆరుగురు పార్లమెంటు సభ్యులు, రాజీనామా చేసి 32 మంది ప్రాణ త్యాగాలు ఫలితమే విశాఖ ఉక్కు సాధనగా ఆయన గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమపై రాష్ట్ర ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్షణం విశాఖ ఉక్కుకు ఘనులు కేటాయించి, సైల్‌లో విలీనం చేయాలని వారు డిమాండ్ చేశారు.



సాయంత్రం సాగర హోటల్ జరిగిన పోలవరం ప్రాజెక్ట్ జాతా నాయకులు లోకా రామారావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆ ప్రాంత సమస్య కాదని ఇది రాష్ట్ర ప్రజలకు సాగునీరు, విద్యుత్ అందించే సమస్యగా గుర్తించాలని అన్నారు. పోలవరం 'జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాం- దేశానికి అంకితం చేస్తున్నామని' ప్రకటించిన బిజెపి ఈ అంశాన్ని మరిచిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి జాత నాయకులు వై. నేతాజీ, జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, జాత నాయకులు మహేష్ జి శ్రీనివాసులు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.వి.కొండారెడ్డి తదితరులు మాట్లాడారు. జాతాల సభలకు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు కంకణాల రమాదేవి, పి.కల్పన, వి.బాలకోటయ్య, జీ. రమేష్, బి.రఘురాం జాతాల ప్రతినిధులు దడాల సుబ్బారావు, సేలం రమేష్, పులి సంతోష్, పి నాగమణి, ఎం.వలి, బి.వెంకటేశ్వర్లు, పి.రామ్మోహన్, గుర్రప్ప, సీనియర్ నాయకులు జాలా అంజయ్య, కే. పెద్దబ్బాయి,తోట తిరుపతిరావు, తంబి శ్రీను, అబ్బా ఆదిలక్ష్మి, వి.మోజెస్, ఎస్‌డి హుస్సేన్, కొర్నపాటి శ్రీనివాసరావు, టి.మహేష్, సిహెచ్ మహేష్, కెఎఫ్ బాబు, బి.వి.రావు, వై అంజమ్మ, రాజ్యలక్ష్మి, మారేళ్ల సుబ్బారావు, భక్తక్సింగ్ రాజు, ఏ.లక్ష్మీనారాయణ సభ్యులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీటి వనరుల వినియోగంపై దృష్టి పెట్టాలి

## ముసి, పాలేరు నదిలో నీరు వృథా కాకుండా చూడాలి

## అవసరమైన చోట చెక్ డ్యాంలు నిర్మించేలా చర్యలు

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి వెల్లడి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవటంపై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో శుక్రవారం నాయుడుపాలెంలోని తన నివాసంలో మంత్రి చర్చించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి, ఆ ప్రాజెక్టును పూర్తి చేయటానికి అవసరమైన బడ్జెట్‌పై అధికారులతో మాట్లాడారు. ముసి, పాలేరు నదిలో నీళ్లు వృథాగా సముద్రంపాలు కాకుండా అవసరమైన చోట చెక్ డ్యాములు నిర్మించే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు ఆయన చెప్పారు. అదేవిధంగా ఒంగోలు బ్రాంచ్ కెనాల్ 14వ మైలు వద్ద ఎస్కేప్ షట్టర్ మరమ్మతు పనులపైనా మంత్రి ఆరా తీశారు. తక్షణమే చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ ఆత్మార్పణ దినోత్సవం

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆత్మాహర్పణ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారికంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం నిర్వహిస్తామని చెప్పిన మేరకు సీఎం చంద్రబాబు పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మాహర్పణ దినోత్సవంలో పాల్గొనటం జరిగిందన్నారు. అధికార లాంఛనాలతో పట్టువస్త్రాలు సమర్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొలుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఎమ్మెల్యే కందులకు ఘన స్వాగతం పలికారు. అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు, సంఘ అధ్యక్షులు దువ్వెల



మురళీమోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి వేమ కృష్ణమూర్తి, కోశాధికారి కంకణాల రమేష్, ఉపాధ్యక్షులు పమిడిమర్రి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిలు వల్లం కొండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు మాగులూరి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి మంచి కంటి వెంకటేశ్వర్లు, రావూరి సుబ్బారాయుడు, స్వామి వెంకట సుబ్రహ్మణ్యం, మేడ అనంత శ్రీనివాసులు, ఉగ్గు వెంకట రామయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి రాజా, మండల ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య కోశాధికారి వెచ్చ కోటయ్య, పట్టణ ఆర్యవైశ్యులు, అమ్మవారి భక్తులు పార్టీ నాయకులు టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి కాటూరి పెద్దబాబు, సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, తానికొండ వెంకట్రా వు, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుదుస్, కొండా యపాలెం సర్పంచ్ సనబోయిన సుబ్బారావు మాధవి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాషలు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి మాతకు మంత్రి అనగాని సత్యప్రసాద్ పట్టువస్త్రాలు సమర్పణ

రేపల్లే, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని ఓల్డ్ టౌన్ శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, పతాకావిష్కరణతో పూజలు ప్రారంభించి, గణపతి పూజ, నవగ్రహ శాంతి హోమం, పూర్ణాహుతి కన్యకపూజ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. కలియుగ పార్వతిగా పేరొందిన అమ్మవారు మహిళల ఆత్మ గౌరవం కోసం ఆత్మాహుతి చేసుకున్నారని వివరించారు. మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీకగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఆర్యవైశ్యులకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అనంతరం వాసవీ దీక్షధారులు కలశాలను, వెండి పల్లకీని ఊరేగించారు. వాసవీ మహాయాగం, గణపతి పూజ, వాసవీ పూజ, పూర్ణహుతితో వాసవీ దీక్ష విరమణ చేశారు. సాయంత్రం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు, అన్నసమారాధన నిర్వచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు శివప్రసాద్, టీడీపి మహిళా విభాగం అధ్యక్షురాలు గౌరీ రామకుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగులను ఇబ్బందులు పెట్టొద్దు

## కూటమి అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేశాం - ఉద్యోగులకు పనిభారం తగ్గించి సమస్యలు పరిష్కరించాలి

### మీడియాతో ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం మాదిరి రెవెన్యూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టొద్దు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడి పని చేశామని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఒంగోలుకు వచ్చిన ఆయన నగరంలోని ఆర్ఎస్ఏ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జీతభత్యాలు చెల్లించకుండా గత ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రెవెన్యూ ఉద్యోగులు పని చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వం ఇప్పటి వరకు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ మాదిరిగానే నేటి ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులపై అధిక పనిభారం మోపడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ 25 వేల కోట్లు బకాయిలను చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 4, 5 తేదీల్లో రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సమావేశాలు అనంతరం భవిషత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్‌లు పాల్గొన్నారు.



### జిల్లా కలెక్టర్‌ను కలసిన బొప్పరాజు

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. తదుపరి రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదనరావు, కార్యదర్శి ఆర్.వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్లు ఎన్‌విబి రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామశర్మ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు వెంకటేశ్వరరెడ్డి, వై.ప్రశాంత్‌నాయుడు, కలెక్టరేట్ అధ్యక్షులు సాయి శ్రీనివాసరావు, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, దర్శి డివిజన్ అధ్యక్షులు శ్రవణ్ పాల్గొన్నారు.



మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడి వివాహం సందర్భంగా శుక్రవారం చెన్నైలోని కల్దాన్ సముద్రప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్‌లో నూతన వధూవరులను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆశీర్వదించారు.

## వివాహ వేడుకలో మంత్రి గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: శుక్రవారం బల్లికురవ మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో జూపల్లి శ్రీను కుమారుని వివాహం సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపల్లి రాఘవరావు,ఎంపిటిసి సభ్యులు లేమాటి శివకుమార్, జూపల్లి శేషగిరిరావు, స్థానిక తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 వరకు సెక్షన్ 30 యాక్ట్ అమలు : డీఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం, మండలం,చందోలు, కర్లపాలెం, వెదుళ్ళపల్లి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్ ను అమలు పరచడం జరిగిందని తెలియజేశారు. బాపట్ల డిఎస్పీ గోగినేని రామాంజనేయులు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రజలు గాని రాజకీయ పార్టీలు గాని ఎవరైనా సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదన్నారు.ఎవరికైనా అత్యవసరం అయితే సంబంధిత పోలీసు అధికారి దగ్గరికి మూడు రోజులు ముందుగానే వారి విన్నపము లిఖితపూర్వకంగా ఇచ్చి అనుమతులు తీసుకోవాలని కోరారు.

## ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆరోగ్యం సిబ్బంది సమయ పాలన పాటిస్తూ వ్యాధిగ్రస్తులపట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించారు.సిబ్బంది సమయపాలన పాటించకపోవడం పై ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వృత్తి దైవంతో సమానమని వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని ఆయన తెలియజేశారు.

## ఆర్యవైశ్య సంఘాల వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున అమ్మవారి నగర సంకీర్తన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుంచి అమ్మవారిశాల వరకు కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు ఆర్యవైశ్యులందరూ శ్రీ వాసవి అమ్మవారికి అభిషేకాలు, అర్చన, పూజలు చేశారు. ఉభయ దాతలు హెూమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కౌతా అనంతయ్య వచ్చిన భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు లు పూర్ణ నాగేశ్వరరావు, యువజన యువజన సంఘం అధ్యక్షులు కందగట్ల శేఖర్, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.2వేల కోట్లు కేటాయించాలి




మార్కాపురం, మేజర్‌న్యూస్: నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వచ్చే బడ్జెట్లో రూ.2,000 కోట్లను కేటాయించాలని, అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అఖిల పక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చే శాసనసభ బడ్జెట్లో రూ 2,000 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంపీజే, ఏఐటీయూసీ, సీఐటీయూ, తదితర పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో కమిటీ కో ఆర్డినేటర్ డికేఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాధరణకు గురవుతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్యం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే నాడు పాలకవర్గం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని దీంతో పాటుగా రెండో సొరంగం నిర్మాణంలో వేసిన ఐదు రంధ్రాలను పూడ్చివేసి మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలలో 2019 అక్టోబర్ కు 18 సంవత్సరాలు నిండిన వారిని మాత్రమే అర్ అర్ ప్యాకేజీకి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే నేటికీ ప్యాకేజీ అందలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్కె కాసిం, సిపిఐ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న, ఏపి రైతు సంఘం నాయకులు కొండయ్య, కోటేశ్వర రావు, కాశయ్య, సిపిఎం నాయకుడు తిరుపతి రెడ్డి, జి.రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, నన్నేసా పాల్గొన్నారు.

# పలు వార్డులలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా మలేరియా విభాగం, పట్టణ పురపాలక సంఘం సంయుక్త కార్యచరణ నిర్వహణలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జై రఘునాథరెడ్డి, జిల్లా మలేరియా అధికారి గోపీనాథ్ పట్టణ పరిధిలో సంజీవ్ గాంధీ కాలనీలో ఉన్నటువంటి సచివాలయము, వివేకానంద కాలనీ, 14వ వార్డు కారుమూరు హనుమంతరావు నాయుడు కాలనీ లో సందర్శించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం ప్రత్యేక పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్యమం, ఫ్రైడే డ్రై డే అనే జాతీయ కీటక జనిత వ్యాధులు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈ వార్డు యందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మలేరియా అధికారి డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ను ఫ్రైడే నిడ్రైడేగ పాటించవలెను, ఇంటి పరిసరాలలో ఇంటి వేలుపల వైపున నీటి నిలువలు లేకుండా దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుని వలెను . దోమలు పెరిగే పరిసరాలను గుర్తించి ప్రదేశాలను ఎప్పటికప్పుడు తొలగించి దోమలు పెరగకుండా దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలెను జ్వరాల లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా స్థానికంగా ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొని ఉచితంగా వైద్య సేవలు పొందవలసినదిగా ఈ సందర్భంగా ప్రజలను కోరారు. దోమ కాటు నుండి రక్షణగా దోమతెరలు, మస్కిటో కాయిల్స్, రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి సైడు కాలములలో స్లిట్ మురుగు ను తొలగించి దోమల పెరగకుండా ఉండేందుకుగాను దోమల నివారణ క్రిమిసంహారక మందులను సైడ్ కాలువల మురుగు నీటిలో పిచ్చి కారి చేశారు. ఈ కార్యక్రమంలోవైద్య ఆరోగ్య సిబ్బంది సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ,బాపట్ల మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్లు, సానిటరీ సెక్రటరీ లు, సానిటరీ మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి ఫీజు పోరు నిరసనగలం గోడపత్రిక ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5 న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఫీజు పోరు నిరసన గళం కార్యక్రమంలో అన్ని విద్యార్థి సంఘాలు పాల్గొనాలని అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఏపీ మాజీ మంత్రి బాపట్ల జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షుడు మేరుగ నాగార్జున. బాపట్ల పట్టణం రథం బజార్ బాపట్ల వైఎస్ ఆర్సిపి కార్యాలయం నందు ఫీజు పోరు కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కంకణ శుద్ధితో నిష్కల్మశంగా ఏ పోరునైనా వెనకాడకుండా ప్రజల కొరకు ప్రజాస్వామ్యం కొరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని, కూటమి ప్రభుత్వం వైయస్సార్సీపీ కార్యకర్తలపై చేస్తున్న ఆగడాలు, అకృత్యాలు, అమానుషాలు, అక్రమంగా పెడుతున్న కేసులు విషయంలో భయపడాల్సిన పనిలేదు అని పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు.5వ తారీఖున వైఎస్ఆర్సీపీ చేపటినటువంటి ఫీజు పోరు కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి సంఘాలు వైయస్సార్సీపి స్టూడెంట్స్ యూనియన్, ఎస్ ఎఫ్ ఐ, ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్సీ సంఘాలు, బీసీ సంఘాలు అనేకమైన విద్యార్థి సంఘాలు పాల్గొని భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేగ దుడల అందాల పోటీలు ప్రదర్శన



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో నిర్వహించిన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గోకుల మిషన్ వారి సౌజన్యంతో లేక దూడలకు అందాల పోటీలో ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ డైరెక్టర్ కె బాల శంకర్, డిప్యూటీ డైరెక్టర్ ఏ హెచ్ తెనాలి డాక్టర్ వై పద్మావతి పాల్గొన్నారు. గేదె దూడలు 62 పాల్గొనగా వాటిలో ప్రథమ ద్వితీయ తృతీయ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గర్భకోశ వ్యాధి గల 52 గేదెలకు చికిత్స చేశారు 200 గేదెలకు,50 దూడలకు నట్టల నివారణ మందు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బాపట్ల డాక్టర్ టి శంకర్రావు, పశువైద్యాధికారులు డాక్టర్ ఎం వనజలక్ష్మి, డాక్టర్ రేచల్ దివ్య, డాక్టర్ నియం మహేష్, గ్రామ సర్పంచ్ ఉప్పు చెంచులక్ష్మి, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు జిల్లా పరిషత్ బాలురోన్నత, బాలికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొయ్యల మూడి నాగపాప, సిహెచ్ ఉషా కుమారిల పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం కొల్లూరులో ఘనంగా జరిగింది. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో కొల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ పాల్గొన్నారు.

## రూ.10లకే గుడ్డ సంచులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు పరచుటకు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు పది రూపాయలకే గుడ్డ సంచులను అందుబాటులోకి తీసుకు వచ్చారు. వీటి ద్వారా క్యారీ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా నివారించవచ్చు.ఈ గుడ్డ సంచులు కావలసినవారు భావనారాయణ స్వామి స్వామి గుడి వద్ద గల పతంజలి షాపులో సంప్రదించగలరు. వివరాలకు 7032865324 నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని తెలియజేశారు ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు.

# వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీసులు అందరిపై ఉండాలని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు.కర్లపాలెం వాసవి ఆర్యవై శ్య కల్యాణ మండపంలో వాసవి క్లబ్,క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత శాసనసభ్యులు నరేంద్రవర్మరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మవారికి హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకట లక్ష్మిని సన్మానించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సురేష్ ,తునుగుంట్ల వెంకట సుబ్బా రావు,లలితబాబు,పబ్బిశెట్టి వెంకట రంగారావు,కె ఓ ఎన్ ఎం ప్రసాద్,కృష్ణ ,పానుగంటి హరినాదబాబు, తునుగుంట్ల రామ్మోహన్ రావు,అమరా వెంకట కృష్ణ,జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్ రెడ్డి, నక్కల వెంకటస్వామి,షేక్ బాజి,పఠాన్ అహ్మద్ బాష,భరత్, కొమ్మూరి మురళి,బొలిశెట్టి రాంబాబు, యక్కల శ్వేత, ఆలపాటి అనూష,కూనం లక్ష్మయ్య,పరమేశ్వరి, నాళం అనిత,కిరణ్ కుమార్,కె.చంద్ర ,నందిపాటి నాగమల్లేశ్వరావు, తడికమల్ల విజయకుమార్ పాల్గొన్నారు.

# న్యాయానిదే గెలుపు

## వైసిపి ప్రభుత్వంలో అమాయకులపై పెట్టిన అక్రమకేసులు, రౌడీషీట్‌లు ఎత్తివేత

### గొట్టిపాటి లక్ష్మికి కృతజ్ఞతలు తెల్పిన కార్యకర్తలు



దర్శి, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల సమయంలో టిడిపి సానుభూతి పరులు, అమాయక ప్రజలపై వైకాపా నాయకులు తప్పుడు కేసులు పెట్టించారని చివరికి న్యాయమే గెలించిందని టిడిపి నాయకులు అన్నారు. నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సానుభూతి పరులు, అమాయక ప్రజానీకంపై పెట్టిన ఎన్నికల కేసులు బైండోవర్ కేసులు రౌడీ షీట్లును రాజకీయాలకతీతంగా ఎత్తివేశారు. నియోజకవర్గంలో దాదాపు 45 మంది వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారిపై ఉన్న కేసులను తొలగించినట్లు పోలీస్ శాఖ ప్రకటించడంతో నాయకులు, కార్యకర్తలు పైన అక్రమ రౌడీ షీట్ కేసులు బనాయించబడ్డ అమాయక ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, హోం మంత్రి అనిత, జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ అదేవిధంగా జిల్లా ఎస్పీ దామోదర్, జిల్లా కలెక్టర్‌తో పలు మార్లు మాట్లాడి రాజకీయాలకతీతంగా అమాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలనిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఆమె విన్నపాన్ని మన్నించి నియోజకవర్గంలోని పలువురు పై గత ఎన్నికల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కి, జిల్లా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్త సాంప్రదాయానికి డాక్టర్ లక్ష్మి శ్రీకారం చుట్టి, రాజకీయాలకతీతంగా మాలాంటి అమాయక ప్రజానీకం పై పెట్టిన కేసులను తొలగించడం చరిత్రలో ఒక అధ్యాయంగా వారు పేర్కొన్నారు. దర్శిలో ప్రశాంతత నెల కొల్పాలన్న లక్ష్మి కృషిని వారి అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వి.సి.రెడ్డి, పసుపులేటి దత్తాత్రేయ, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న), నియోజకవర్గ ఐ.టీడీపిఅధ్యక్షులు యస్.వి. రామయ్య టిడిపి నాయకులు, సానె సుబ్బయ్య, కర్నా శ్రీను, ఊరిబిండి మధు బ్రదర్స్, అనంత బాల నరసింహారావు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ వెంటనే ప్రకటించాలి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ




దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా మెగాడీఎస్సిని ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను శుక్రవారం స్థానిక గుజ్జుల సరళా దేవి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధిపరిచే విధంగా దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి పారిశ్రామిక కారిడారుగా అభివృద్ధి పరచి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల పైన ఆలోచన చేసి ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభలలో రాష్ట్రంలోని యువత అంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి నిరుద్యోగంపై పోరాటం చేయాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నెబోయిన రామంజి యాదవ్, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీను, అభిషేక్, వీరయ్య చౌదరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుకు పేదరికం అడ్డుకాదు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం వద్ద గల వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. తరగతి గదులను వసతి గృహాన్ని, వంటగదిని మరియు డైనింగ్ హాల్‌ను ఆయన పరిశీలించారు. బాలికలతో కలిసి చైర్మన్ భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గతంలో చదువుకి పేదరికం అడ్డుగా ఉండేదని ,ఇప్పుడు పేదరికం చదువుకు అడ్డు కాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కనిగిరిలోని గురుకుల పాఠశాల ఈ ప్రాంత వెనుకబడిన కులాల బాలికలకు దేవుడిచ్చిన వరమని అన్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతి గదికి 40 మంది బాలికలకు ప్రవేశం కల్పిస్తూ, సదుపాయాలు ఉచితంగానే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బాలికల చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అవకాశమిస్తున్న దున్న బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని క్రమశిక్షణతో చదువుకుంటే వారి జీవితాలు భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటాయని చైర్మన్ తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో గురుకుల పాఠశాలకు నూతన స్థలములో భవన నిర్మాణం చేసి బాలికలకు శాశ్వత వసతి గృహాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. బీసీ బాలికల గురుకుల పాఠశాల శాశ్వత వసతి గృహ నిర్మాణం కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ అన్నారు.

# ఎన్.టి.ఆర్ పార్క్ అభివృద్ధికి ప్రణాళిక చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఎన్.టి.ఆర్ పల్లె వనం పార్క్ అభివృద్ధికి ప్రణాళిక తయారు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ పిచ్చయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రధానంగా పట్టణంలోని ఎన్టీఆర్ పల్లెవనం పార్కును అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రూపొందించామని ఫారెస్ట్ ఆధీనంలో ఉన్న పార్కును మున్సిపాలిటీకి అప్పగించే విధంగా ప్రతిపాదన పంపి ఉన్నామని ప్రతిపాదన వచ్చిన అనంతరం పార్కును అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికను రూపొందించామని అలానే పలు వార్డులలో సిసి రోడ్లు సైడ్ కాలువలు మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్ ఆమోదించినట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వ రరావు, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరం ఉపయోగించుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలను పశు పోషకులు ఉపయోగించుకోవాలని సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి కోరారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో పశు వైద్యాధి కారిణి డాక్టర్ విజయ లక్ష్మి పశువులను పరిశీలించి ఉచితంగా మందులు



పంపిణీ చేశారు. 2300 గొర్రెలు కు టీకాలు వేశారు. ఏడు గేదలను పరిశీలించారు, నట్టలు నివారణకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, గొర్రెలు, మేకలు సంఘం అధ్యక్షులు మండలపు శ్రీనివాసరావు, వెటర్నర్ అసిస్టెంట్ రత్న పాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



దొనకొండ, మేజర్‌న్యూస్: సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరులో ఈనెల 3, 4, 5 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో మహాసభల గోడ పత్రికను దొనకొండ పంచాయతీలోని వి.వి.ప్రపురంలో సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ప్రజా సమస్యలు మీద అనేక పోరాటాలు త్యాగాలు నిస్వార్థ సేవ చేయటం ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత నిజాయితీతో సిపిఎం ముందుండి పోరాటం చేస్తుంది. అన్నారు విశాఖ స్టీల్ కు సొంత గనులు ఇవ్వాలని ట్రూ ఆఫ్ పేరుతో పెంచిన కరెంట్ చార్జీలనురద్దు చేయాలి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు నిలుపుదల చేయాలి సిపిఎం మహాసభ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులురైతులు, వ్యవసాయ కార్మికులు మహిళలు విద్యార్థులుయువజనులు నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయ మధ్యతరగతి రంగాల సమస్యలపై నిరంతరము సిపిఎం ఆందోళన నిర్వహిస్తుందన్నారు. ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కర్ణ హనుమయ్య, మండల సిఐటియు అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, కిరణ్ కుమార్, బండారు బ్రహ్మయ్య, సామ్సన్, రాయనా చెన్నయ్య, సిఐటియు నాయకులు అంజిబాబు, రాయన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి యువనేత మృతికి నివాళి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలం లోని చందవరం పంచాయతీ దేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు(32) నిన్న బుధవారం దర్శిలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ దేశిరెడ్డిపల్లిలోని వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివదేహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియజేసి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని ఓదార్చారు. వెంకటేశ్వర్లు మృతి చాల బాధాకరమని పార్టీకి తీరని లోటని అన్నారు.కార్యక్రమంలో దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, మండల నాయకులు వీరపునేని వెంకన్నచౌదరి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీవెంకటేశ్వర్లు, కామేపల్లి చెంచయ్య, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని నరసింహనాయుడు పాలెం గ్రామానికి చెందిన రామగిరి సైదమ్మ గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల నాయకులు శృంగవరపు నాగ సుబ్బారెడ్డి కొత్తం రఘునాథరెడ్డి పదివేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించి వారిని ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు నిమ్మకాయల సుబ్బారెడ్డి, మోడీ ఆంజనేయులు, కొమ్మతోటి సుబ్బయ్య, తోహిద్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దిగప్రు జాతీయ రహదారిపై జంగిల్ కేఫ్ వద్ద రోడ్డు పక్కన ఉన్న కాలవలో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించినట్లుగా వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు కు సమాచారం రావడంతో ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించినట్లు, మృతుని వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.